# ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ

## (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ)

# కళ్యాణమస్తు పథకం



వేద సంస్కృతిని ప్రోత్సహించడానికి కళ్యాణమస్తు పథకాన్ని బ్రాహ్మణ సంక్షేమ సంస్థ ప్రవేశపెట్టింది. పౌరోహిత్యం, అర్చకత్వం, వేదపారాయణం మొదలగు వృత్తులలో వున్న బ్రాహ్మణ యువకులను వివాహమాడడానికి బ్రాహ్మణ యువతులు ముందుకు రావడం లేదు. ఈ వృత్తులలో వున్నవారిని వివాహమాడే బ్రాహ్మణ యువతులకు ప్రోత్సహంగా ఆర్థిక సహాయం అందించాలని బ్రాహ్మణ సంక్షేమ సంస్థ నిర్ణయించింది. ఈ పథకం క్రింద ఒకే ఒక్కసారి ప్రయోజనం గా రూ.75,000 (డెబ్బై ఐదు వేల రూపాయలు మాత్రమే) పెండ్లి కుమార్తెకు అందించడం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నివసిస్తూ, పౌరోహిత్యం, అర్చకత్వం, వేదపారాయణం మొదలగు వృత్తుల ద్వారా జీవనోపాధి పొందుతున్న బ్రాహ్మణ యువకులను వివాహమాడే బ్రాహ్మణ యువతులకు ఈ పథకం వర్తిస్తుంది.

**<u>అర్హతలు:</u>**

- పెండ్లి కుమార్తె (దరఖాస్తుదారు) కు వివాహ సమయానికి 18 సంవత్సరములు మరియు పెండ్లి కుమారునికి 21 సంవత్సరాల వయసు నిండి వుండాలి.
- పెండ్లి కుమార్తె మరియు ఆమె తల్లిదండ్రులు బ్రాహ్మణ కులములకు చెందిన వారై వుండాలి.
- పెండ్లికుమారుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నివసిస్తూ పౌరోహిత్యం/అర్చకత్వం/ వేదపారాయణం వృత్తుల ద్వారా జీవనోపాధిపొందుతూ వుండాలి.
- పెండ్లి కుమారుడు ప్రజా సాధికార సర్వేలో తన వివరాలు నమోదు చేసుకొని వుండాలి.
- పెండ్లి కుమారుడు వేరే ఇతర సంస్థలో పూర్తికాలపు ఉద్యోగి అయి వుండకూడదు. వేరే వృత్తుల ద్వారా ఉపాధి పొందకూడదు. పూర్తికాలపు వ్యాపారవేత్త పారిశ్రామికవేత్త అయి వుండకూడదు.

**దరఖాస్తు చేసే విధానం:**

- www.andhrabrahmin.ap.gov.in వెబ్ సైట్ ద్వారా పెండ్లికుమార్తె ఆన్ లైన్ లో సంబంధిత పత్రాలతో వివాహానికి ముందు 15 రోజుల లోపు లేదా వివాహమైన 30 రోజులలోపు గానీ దరఖాస్తు చేసుకోవాలి.

**దరఖాస్తు తో జత చేయవలసిన పత్రాలు:**

| పెండ్లి కుమార్తె (అమ్మాయి) | పెండ్లి కుమారుడు (అబ్బాయి) |
|---|---|
| 1. పాస్ పోర్టు సైజు ఫొటో | 1. పాస్ పోర్టు సైజు ఫొటో |
| 2. ఆధార్ కార్డు (చిరునామాతో పాటు) | 2. ఆధార్ కార్డు (చిరునామాతో పాటు) |
| 3. సంబంధిత అధికారిచే జారీ చేయబడిన కులధృవీకరణ పత్రము | 3. సంబంధిత అధికారిచే జారీ చేయబడిన కులధృవీకరణ పత్రము |
| 4. జనన తేదీ ధృవీకరణ పత్రము ( SSC / మీ సేవ ద్వారా పొందిన ధృవీకరణ పత్రము) | 4. జనన తేదీ ధృవీకరణ పత్రము ( SSC / మీ సేవ ద్వారా పొందిన ధృవీకరణ పత్రము) |
| 5. పెండ్లికుమార్తె తరపు నుండి వివాహ శుభలేఖ (ఆహ్వాన పత్రము) | 5. పెండ్లికుమారుని తరపు నుండి వివాహ శుభలేఖ (ఆహ్వాన పత్రము) |
| 6. ఏదేని జాతీయ బ్యాంకులో పెండ్లికుమార్తె పేరున వున్న సేవింగ్సు ఖాతా పాసు పుస్తకము | 6. నిర్ణీత నమూనాలో, వృత్తికి సంబంధించి, (పౌరోహిత్యం, అర్చకత్వం, వేదపారాయణం) సంబంధిత అధికారి అనగా సంబంధిత దేవాలయ కార్య నిర్వహణాధికారి/ అసిస్టెంటు కమీషనరు జారీ చేసిన ప్రమాణ పత్రము. |
| 7. వివాహ సమయంలో తీసిన వధూవరులు కలిసి వున్న స్పష్టమైన ఫోటో. | |
| 8. సంబంధిత అధికారిచే జారీ చేయబడిన వివాహ ధృవీకరణ పత్రము నకలు | |

ఎంపిక:

- దరఖాస్తుల పరిశీలన, అంతిమ ఎంపికను బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క రాష్ట్రస్థాయి ఎంపిక కమిటీ(SLSC) చేస్తుంది

ఆర్థిక సహాయం అందించే విధానం:

- పైన తెలిపిన సంబంధిన పత్రాలన్నీ అప్ లోడు చేస్తూ ఆన్ లైన్ లో పంపిన దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, ఈ పథకం యొక్క ఆర్థిక సహాయం దరఖాస్తులో పేర్కొనబడిన పెండ్లి కుమార్తె సేవింగ్స్ బ్యాంకు అకౌంటుకు ఆన్ లైనులో నేరుగా జమ చేయబడును.
- పెండ్లి కుమార్తె, పెండ్లి కుమారుడు, దరఖాస్తులో ఇచ్చిన వివరాలలో / జతచేసిన పత్రాలలో ఏవైనా వాస్తవం కాదని తెలిసినట్లయితే ఈ పథకం ద్వారా మంజూరు చేసిన ప్రయోజనాన్ని రద్దు చేయడం ఉపసంహరించడం లేదా అందించిన మొత్తాన్ని తిరిగి రాబట్టుకునే హక్కు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ కు గలదు.

***

# ధృవ పత్రము

(ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ దేవదాయ శాఖ దేవాలయ కార్య నిర్వహణాధికారి/అసిస్టెంటు కమీషనరు జారీ చేయాలి.)

.......................................................................................గ్రామం లో నివాసముంటున్న శ్రీ ................................................... గారి కుమారుడైన శ్రీ ................................................. వయసు ................ బ్రాహ్మణ కులమునకు (ఓ.సి.) చెంది వున్నారు. వీరి గోత్రము ........................................

- ఇతను ...............................గ్రామములో ............................................దేవాలయములో పూర్తికాలపు అర్చకులుగా ఉద్యోగం చేస్తున్నారు.

(లేదా )

- ఇతను తన జీవనోపాధి కొరకు ............................................ (పౌరోహిత్యం/ అర్చకత్వం/ వేదపారాయణం) వృత్తిలో కొనసాగుతున్నారు.

ఇతను వేరే ఏ సంస్థలో పూర్తికాలపు ఉద్యోగి గాని, వ్యాపారస్తుడు గాని, పారిశ్రామికవేత్త గానీ కాదు. పైన పేర్కొన్న విషయాలన్నీ నా పరిజ్ఞానము మేరకు వాస్తవములని ధృవీకరిస్తున్నాను.

ఈ ధృవీకరణ పత్రము ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ అమలు చేస్తున్న కళ్యాణమస్తు పథకం క్రింద ప్రయోజనం కొరకు దరఖాస్తు చేసుకొనడానికి మాత్రమే జారీ చేయబడినది.

స్థలము: సంతకము:

తేదీ. పేరు:

ఉద్యోగి కోడు:

మొబైల్ నంబరు:

కార్యాలయ సీలు: